

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు నంద్యాల
మంగళవారం | 03 జూన్ 2025






- ఐదేళ్ళల్లో హామీలకు 85శాతం ఎగనామం పెట్టిన వైసీపీ
- శివకుమార్‌కు వెన్నుపోటు..బాబాయ్‌కి గొడ్డలి వేటు
- ఆస్తి కోసం తల్లిని, చెల్లిని గెంటిన జగన్..
- కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు
- రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్

## ఏడాదిలోనే 70 శాతం హామీలు అమలు చేసిన
# కూటమి ప్రభుత్వం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** బీసీ సామాజిక వర్గానికి చెందిన జింకా వెంకట నరసయ్య తన బెరైటీస్ మైన్‌లో జగన్ తాత రాజారెడ్డికి కొంత భాగస్వామ్యం కల్పిస్తే కృతజ్ఞత లేకుండా మైన్ ఓనర్ ను హత్యచేసి ఆ మైన్‌ను రాజారెడ్డి కబ్జా చేశాడని, కాంగ్రెస్‌ను అడ్డంపెట్టుకుని రూ.లక్షల కోట్లు దోచుకుని అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీ పార్టీని స్థాపించాడని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. శివకుమార్ స్థాపించిన వైకాపా పార్టీని కబ్జా చేసి ఆయన వెన్నుపోటు పొడిచాడని ఎత్తుకుని పెంచిన బాబాయ్‌ని గొడ్డలివేటుతో నరికి చంపిన కిరాతకులను కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచాడని, ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటివేసి కుటుంబ వ్యవస్థకే మాయనిమచ్చ తెచ్చాడన్నారు. ఐదేళ్ళ పాలనలో 85శాతం హామీలు ఎగనామం పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచాడని, మద్యపాన నిషేధంపై మాటతప్పి మడమతిప్పి విషపూరిత మద్యం పోసి పేదల ఆరోగ్యానికి వెన్నుపోటు పొడిచాడని, మెగా డిఎస్సీ హామీపై మాట తప్పి యువతకు వెన్నుపోటు పొడిచాడని విమర్శించారు. కూటమీ పాలనలో తొలి ఏడాదిలోనే 70శాతం హామీలు చంద్రబాబు నెరవేర్చారని అన్నారు. మొదటి నెలలోనే రూ.4వేల పింఛన్ అమలు, డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి మొదటి సంతకం మాట నిలబెట్టుకున్నామని దీపం–2 కింద 3సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలు పూడ్చి ఇప్పటికి రూ.1200కోట్లు ఖర్చుచేసి 20వేల కి.మీ రోడ్లు బాగుచేశామన్నారు. చెత్తపన్ను రద్దు చేశామని, గత ప్రభుత్వం పన్ను వేసింది కాని 83లక్షల టన్నుల చెత్త తీయలేదని అన్నారు. సోలార్ విద్యుత్ పథకంలో బీసీలకు 3కి.వాట్లకు గాను మొత్తం రూ.98వేలు సబ్సిడీ అందిస్తున్నామని అధికారంలో వచ్చి తొలి ఏడాదిలోనే 70శాతం హామీలు పూర్తి చేసిన ప్రభుత్వం మరొకటి లేదన్నారు. అసలైన వెన్నుపోటుదారుడు జగన్‌రెడ్డి అని వెన్నుపోటు అంటూ ధర్నాలు చేయడం దొంగేదొంగ అన్నట్లుగా ఉందని జగన్ ముఠా దుష్ప్రచారాలు తిప్పికొట్టి అభివృద్ధి సంక్షేమాన్ని నిలబెట్టుకోవాలన్నారు.

## రైతుకు సబ్సిడీ కన్నా గిట్టుబాటు ధర లభిస్తే..
# వ్యవసాయ అభివృద్ధి



జ్యోతి ప్రజ్వళన చేస్తున్న టీజీ వెంకటేష్ తదితరులు

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** దేశంలో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోవడానికి పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించకపోవడమే ప్రధాన కారణమని పద్మశ్రీ గరికపాటి నరసింహరావు అన్నారు. సోమవారం సాయంత్రం టీజీవి కళాక్షేత్రంలో రైతు చైతన్య సదస్సు జరిగింది. ఈ సదస్సును మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, గరికపాటిలు జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. సభ ప్రారంభంలో టీజీ వెంకటేష్ టీజీవి కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య గిరికపాటి సత్కరించారు. అనంతరం ఆయన రైతులనుద్దేశించి ప్రసంగించారు. నేడు రియల్ ఎస్టేట్ ద్వారా వ్యవసాయ భూమి తగ్గిపోయిందని దీంతో రైతులకు ఆదాయం లేదన్నారు. స్మార్ట్ ఫోన్‌లు జీవితాలను నాశనం చేస్తున్నాయని తెలిపారు. రైతులకు రుణమాఫీ కన్నా గిట్టుబాటు ధర లు ఎంతో ముఖ్యమన్నారు. రైతులు హాజరైన ఈ సభకు గరికపాటి రైతుల చైతన్య సదస్సుగా మార్చి ఆధ్యాత్మిక ప్రసంగాన్ని జోడించి మాట్లాడారు.

# ప్రజా ఫిర్యాదుల పై అలసత్వం ప్రదర్శించవద్దు

- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదులపై అలసత్వం ప్రదర్శించ వద్దని, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించినఫిర్యాదులన్నిం టిపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కొత్తపేటలో టుటౌన్ పోలీస్‌స్టేషన్ పక్కనున్న ఎస్పి క్యాంపు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 83 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి త్వరితగతిన సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. భాదితుల ఫిర్యాదులలో కొన్ని కెనడాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి హైదరాబాద్‌కు చెందిన అభిలాష్ రూ.7లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు బుధవార పేటకు చెందిన అఖిలేష్ ఫిర్యాదు చేశారు.

మిగతా 2లో

# దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించండి

- ఒక్క అర్జీ కూడా గడువు దాటకూడదు
- జిల్లా కలెక్టర్ రంజీత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** పిజిఆర్ఎస్‌లో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు నిర్ణీత గడువులోగ సమస్యలను పరిష్కారం చేయాలని, ఒక్క అర్జీ కూడా పరిష్కారంలో గడువు దాటకూడదని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కర్నూలు కలెక్టరేట్‌లోని సునయనా ఆడిటోరియం నందు పిజిఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అనంతరం ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లాగిన్‌లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని,



2లో

వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

## ప్రజా విజ్ఞప్తులను నాణ్యతతో
# వేగవంతంగా పరిష్కరించండి



2లో

ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన

## సీఎం సూపర్ సిక్స్ హామీలను
# అమలు చేయాలి

– సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



2లో

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని పేద ప్రజలకు పట్టణాల్లో 2సెం ట్లు, గ్రామాల్లో 3సెంట్ల ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణాలకు ఐదు లక్షలు కేటాయించాలని, సూపర్ సిక్స్ హామీలను అమలు చేసేవరకు సీపీఐ పార్టీ పోరాటం ఆగ దని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సూర్య
మంగళవారం | 03 జూన్ 2025

# 4న వెన్నుపోటు దినోత్సవం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 4వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, ఉపాధ్యక్షుడు దాల్‌మిల్ అమీర్ బాషాలు పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం నంద్యాల పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి కార్యాలయంలో వెన్నుపోటు దినోత్సవ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీలైన సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేయక ప్రజలను మోసం చేశారని సాధ్యం కాని హామీలను ఇచ్చి వాటిని అమలు చేయక వైఫల్యం చెందారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుంచి అనేక రంగాలను నిర్వీర్యం చేశారని ప్రధానంగా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో వైఫల్యం చెందారని విమర్శించారు. ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన వెన్నుపోటు దినోత్సవాన్ని పట్టణంలోని ఉదయానంద రెసిడెన్సీ నుంచి ఉదయం 10గంటలకు భారీ ర్యాలీగా తరలివెళ్లి జిల్లా



వెన్నుపోటు దినోత్సవ పోస్టర్‌ను విడుదల చేస్తున్న వైసీపీ నాయకులు

కలెక్టర్ కార్యాలయంకు చేరుకుని ప్రజల సమస్యలను, వినతులను జిల్లా కలెక్టర్‌కు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి దాదాపు ఏడాది కావస్తున్నా ప్రజలకు చేసిన మంచి ఎక్కడ కనిపించడం లేదని అన్నారు. 40సంవత్సరాల ఇండస్ట్రీ అని చెప్పుకుంటున్న చంద్రబాబు తన నైజాన్ని మరోసారి బహిర్గతం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రజలు వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన మంచి పనుల కంటే చంద్రబాబు నాయుడు మరింత మంచిని, ఎంతో మేలు చేస్తారని నమ్మి ఓట్లను వేసి అధికారం కట్టబెట్టారని నేడు మోసపోయారని విమర్శించారు. ఈకార్యక్రమంలో ప్రహ్లాదరెడ్డి, అంజిరెడ్డి, పురుషోత్తంరెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, ఆర్థర్, సోమ శేఖర్‌రెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల మూసివేతపై ఫిర్యాదు

- టిడిపి వర్సెస్ టిడిపి
- నడిగడ్డ వివాదంపై ముచ్చటగా మూడవ ఫిర్యాదు
- రహదారులు మూసివేతతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు
- మరో ఫిర్యాదుకు సిద్ధమవుతున్న కాలనీ వాసులు

నంద్యాల అర్బన్ , మేజర్‌న్యూస్: నంద్యాల పాత పట్టణంలోని నడిగడ్డలో రహదారుల మూసివేత సమస్య జఠిలంగా మారింది. ఇప్పటికే పోలీసులకు రెండు ఫిర్యాదు అందగా తాజాగా ఒక స్థల యజమానులు పోలీసులకు మరో ఫిర్యాదును అందచేశారు. రహదారుల వివాదంలోని మరో వర్గం వివాదానికి కేంద్ర బిందువైన స్థలం యజమానులపై కోర్టును ఆశ్రయించారు. ర హదారులపై టిడిపిలోని రెండు వర్గాలు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదులు చేసుకోవడం వివాదం రోజుకొక మలుపు తిరుగుతోంది. మరోవైపు రహదారుల మూసివేతతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రాంతంలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను యజమానులు నిలిపి వేసుకున్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన మెటీరియల్స్‌ను తీసుకొని వెళ్లేందుకు రహదారిపై మట్టికుప్ప అడ్డుగా ఉండటంతో నిర్మాణాలను తాత్కాలికంగా నిలిపి వేసుకున్నారు. ఇళ్ల నిర్మాణాలతో పాటు అక్కడ నివాసం ఉంటున్న కాలనీలోని ఇళ్ల యజమానులు రాకపోకలపై న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నారు. వివరాల్లోకి వెళితే...నడిగడ్డలోని ఒక ప్రాంతంలోని ఒక వెంచర్‌లో రహదారుల మూసివేత సమస్య తీవ్రతరం అయింది. సూర్య దినపత్రిలో నంద్యాలలో హై టెన్షన్...టెన్షన్ అన్న వార్త కథనం ర హదారుల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చిన విషయం పాఠకులకు విధితమే. ఆ ప్రాంతంలో ప్రజలు క్షణం క్షణం భయం భయంగా గడుపుతున్న విషయాన్ని వెలుగులోకి తెచ్చింది. తాజాగా అధికార పార్టీలోని రెండు వర్గాల మధ్య తలెత్తిన రహదారుల అంశం జఠిలతరం కావడంతో వివాదం కాస్తా పోలీసుల వద్దకు చేరింది. టిడిపిలోని ఇరు వర్గాలు మధ్య ఘర్షణ తలెత్తిన సమయంలో అధికార పార్టీ మహానాడులో పోలీసులు విధుల్లో ఉండటంతో ఇరువర్గాల ఫిర్యాదులు పోలీసుల వద్ద విచారణలో ఉండ గానే స్థల యజమానులు మరో ఫిర్యాదును పోలీసులకు అందచేశారు. పోలీసులు రహదారుల సమస్యను అధికార


రహదారిపై అడ్డంగా మట్టికుప్ప


30 May 2025 - Page 1

నంద్యాలలో

హై టెన్షన్.. టెన్షన్

- నడిగడ్డలో క్షణం..క్షణం భయం..భయం
- ఒక వెంచర్ నుంచి వెళ్లే రహదారి మూసివేత
- రాకపోకలు నిషేధిస్తూ నిర్మాణాలు
- ఇప్పటికే ఒక వర్గం పై మరో వర్గం దాడి
- పోలీసులకు ఫిర్యాదు చేసుకున్న ఇరువర్గాలు
- తాజాగా ఒక వర్గానికి తీవ్ర బెదిరింపులు..పోలీసులకు మరో ఫిర్యాదు..!

రహదారిపై అడ్డంగా మట్టి కుప్ప

సూర్య వార్త కథనం

పార్టీ పెద్దల దృష్టికి తీసుకొని వెళ్ళినట్లు తెలుస్తోంది. ఘర్షణ ఘటన జరిగి రోజుల గడిచిపోతున్నాయి. ఆ వెంచర్‌లో రహదారులను మూసివేయడంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్ర మంలోనే ఆ ప్రాంతంలోని ఒక స్థల యజమానులకు ఒక వర్గం తీవ్ర బెదిరింపులను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. వివాదానికి కేంద్ర బిందువైన వెంచర్‌లో ప్లాట్లను వేసి ప్రజలు విక్రయించిన విషయం పాఠకులకు విధితమే. ఆ వెంచర్‌కు వె ళ్లేందుకు చూపించిన రహదారిపై ఆ వెంచర్ యజమానులకు రాకపోకలు సాగించేందుకు తమ నుంచి ఏలాంటి హక్కు పొందలేదని ఆ స్థల యజమానులు చె బుతున్నారు. వెంచర్‌కు వెళ్లేందుకు ప్లాట్ల యజమానులు రహదారిలో రాకపోకలు సాగించేందుకు హక్కులు లేకపోయినా వెంచర్‌లో ఏర్పాటు చేసిన రహదారులను మూసివేయడాన్ని స్థల యజమానులు ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. రహదారుల మూసివేతపై జోక్యం చేసుకోవాల్సిన ప్రభుత్వ శాఖలు ఇరు వర్గాల్లోని యజయానులు అధికార తెలుగుదేశం పార్టీకి చెందిన వారు ముందుకు మూడు అడుగులు...వెనుకకు ఆరు అడుగులు అన్న చందంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పోలీసులకు అందిన మూడు ఫిర్యాదులపై విచారణ చేపడితే ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తు న్నాయి. వివాదం కాస్తా కోర్టు వరకు వెళ్లడంతో అధికార యంత్రాంగం న్యాయ నిపుణులతో చర్చించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరి ప్రభుత్వ శాఖల అధికార యంత్రాంగాలు రహదారుల మూసివేతకు ఏలాంటి ముగింపును ఇస్తాయో వేచి చూడాలి.

## సీఎం సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలి

(మొదటిపేజి తరువాయి..)

సోమవారం నంద్యాల పట్టణంలో గృహ లబ్ధిదారులతో కలిసి రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో లబ్ధిదరులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నేడు అన్ని మండల కేంద్రాల వద్ద ఇంటి స్థలాలు ఇచ్చి ఇళ్ళ నిర్మాణాలకు ఐదు లక్షలు కేటాయించాలంటూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జూన్ 12వ తేదీ నాటికి ప్రస్తుత ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకుంటుందని కాని ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయలేదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఏవైతే హామీలు ఇచ్చిందో వాటిని అమలు చేయాలని లేకుంటే వామపక్ష పార్టీలతో పాటు కలిసి వచ్చే అన్ని పార్టీలతో పాటు కలిసి వచ్చే ముందుకు వెళతామన్నారు. గత వైకాపా ప్రభుత్వం కేవలం సెంటు, సెంటున్నర ఇంటి స్థలాలు 30లక్షల మందికి ఇస్తామని చెప్పి ఎవరికి ఇవ్వలేదని ఆరోపించారు. రాష్ట్ర కేబినెట్‌లో తీర్మానం చేసి కూడా నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఇవ్వకపోవడం ఏమిటని ఆయన నిలదీశారు. సూపర్‌సిక్స్ పథకాల హామీ ఏమైందని తొలి సంతకం డిఎస్‌సిపై చేసి ఇప్పటి వరకు డిఎస్సీ నిర్వహణ చేయలేదని ఆయన ఆరోపించారు. దాదాపు ఆరు లక్షల మంది నిరుద్యోగులు డిఎస్సీ కోసం ఎదురు చూస్తుంటే 16వేలు టీచర్ పోస్టులు ఇప్పుడు వదిలారని, అది కూడా ఈనెల 6 నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నా. తల్లికి వందనం పపేరిట ప్రతి ఇంట్లో ఇద్దరు, ముగ్గురు ఉంటే కూడా ఇస్తామని చెప్పి ఇంతవరకు ఒక్కొరికి కూడా ఇవ్వలేదని ఉచిత బస్సు హామీ ఏమైందన్నారు. ఇంట్లో ఉన్న ప్రతి మహిళకు నెలకు రూ.1500లు వేస్తానన్న హామీని సీఎం చంద్రబాబు మరిచారన్నారు. రాష్ట్రంలో రేషన్ షాపుల్లో సన్నబియ్యం వేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఇళ్లు లేని 13వేల మంది లబ్ధిదారులను గుర్తించారని, కాని ఇంతవరకు ఎవరికి ఇంటి స్థలాలు ఇవ్వలేదన్నారు. 2470మందికి దరఖాస్తు చేయించామని, వారికి ఇంటి స్థలాలు వచ్చే వరకు సీపీఐ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈసమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకన్న, రాధాకృష్ణ, సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, మురళీధర్, సోమన్న, భార్గవ్, శ్రీనివాసులు, లోఈ్మదేవి, సుశీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించండి

(మొదటిపేజి తరువాయి..)

బియాండ్‌ఎస్‌ఎల్‌ఏ వెళ్లకూడదని చెప్పినప్పటికీ కూడా సర్వే శాఖలో 2ఫిర్యాదులు బియాండ్ ఎస్‌ఎల్‌ఏ వెళ్లాయని, సంబంధిత సర్వేయర్లను సస్పెండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్‌కు సూచించారు. అలాగే ఏడి, సర్వేకి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని జెసిని ఆదేశించారు. అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని చెప్పినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని చూడకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. కృష్ణగిరిలో 1, కర్నూలు అర్బన్‌లో 2, మండల సర్వేయర్‌లో 1, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి, కర్నూలు వద్ద 1, రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ డిస్టిక్ కోఆర్డినేటర్‌లో 2, ఎమ్మిగ నూరులో 1, సాంఘీక సంక్షేమ శాఖ లాగిన్‌లో 1, జియం పరిశ్రమల శాఖ వద్ద ఒక అర్జీని వారం రోజుల నుండి చూడకుండ ఉన్నాయన్నారు. అధికారులు వారం రోజులు అర్జీలను చూడకుండ ఉంటే వారికి మెమోలు జారీ చేయాలని, తదుపరి డిసిప్లనరీ యాక్షన్ తీసుకోవాలని కలెక్టర్ డిఆర్‌ఓను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్‌లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. జెసి బి నవ్య మాట్లాడుతూ యోగాంధ్ర క్యాంపెయిన్‌లో భాగంగా మండలాలలో ట్రైనర్ల రిజిస్ట్రేషన్‌లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే జూన్ 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సంబంధించి కార్యక్రమాల నిర్వహణకు వేదికలను గుర్తించాలని జెసి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులపై అలసత్వం ప్రదర్శించవద్దు

(మొదటిపేజి తరువాయి..)

చిట్టీల పేరుతో డబ్బులు కట్టించుకుని కర్నూలు షరీన్ నగర్‌కు చెందిన హేమంత్‌కుమార్ అతని తల్లి పరమేశ్వరిలు మోసం చేశారని ఆదిత్య నగర్‌కు చెందిన శివరాఘవాచారి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో డిపిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాకు కౌన్సిలర్ దయాసాగర్ రాజీనామ

★ఎమ్మిగనూరు టిడిపికి బిగ్‌షాక్


**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** గత ప్రభుత్వ పాలనలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన ముగ్గురు తెదేపా కౌన్సిలర్‌లలో ముఖ్యలు దయాసాగర్ ఒకరు.. ఆయన సోమవారం తెలుగుదేవం పార్టీ సభ్యత్వానికి, తనపై ఉన్న బాద్యతకు, పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటనలో ప్రకటిర్చారు. ఇందులో తన వ్యక్తిగత కారణాలతో పార్టీ నుండి బయటకు వెళ్తునట్లు వెళ్లడించారు. 21వ వార్డులో తనదైన ముద్రను వేసుకున్న. దయాసాగర్‌కు పార్టీ అనేకరకాలుగా గౌరవించిందనిఒ గుర్తు చేశారచు ఇందుకు కృతజ్ఞుడినే అన్నారు. దీంతో తెలుగుదేశంకు ఓరకంగా చెప్పాలంటే గట్టిదెబ్బ తగిలినట్టే అని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

## ప్రజా విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించండి

(మొదటిపేజి తరువాయి..)

ప్రజల నుంచి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్వో రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సమస్యకు ఖచ్చితమైన పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం కార్యాలయ ఫిర్యాదులను కూడా పరిష్కరించడంతో పాటు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పెండింగ్‌లో ఉన్న సర్వే ప్రక్రియను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రధానంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలన్ని ఈనెల 5వ తేదీ నుంచరి ప్లాస్టిక్ రహిత వినియోగాన్ని ప్రారంభించాలని సూచించారు. అటవీశాఖ సహకారంతో జిల్లా వ్యాప్తంగా విరివిగా మొక్కలు నాటడంతో పాటు ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమాలను విస్తృతం చేసి జిల్లాలో పచ్చదనం పెంపుదలకు కృషి చేయాలన్నారు. పీఎం సూర్యఘర్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ సంఖ్యను పెంచేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. పోర్టల్‌లో వచ్చిన దరఖాస్తుల్లో 400దరఖాస్తులకు అనుమతులు మంజూరయ్యాయని దరఖాస్తుదారులకు రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో 220 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కరించడానికి దరఖాస్తులు సమర్పించుకున్నారు.

## ఎరువులను అక్రమంగా రవాణా చేస్తే చర్యలు తప్పవు - ఏడిఏ,ఏఓ



**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** ఎరువులను అక్రమంగా రవాణా చేస్తే చర్యలు తప్పవని అగ్రికల్చర్ ఏడిఏ బాలవర్ధిరాజు, ఏఓ ఆశోక్ కుమార్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ పెద్దయ్యలు పేర్కొన్నారు. సోమవారం శిరుగుప్ప చెక్ పోస్టు వద్ద ముమ్మరంగా వాహనాల తనిఖీలు వారు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం ఎరువులను రాష్ట్రాలకు,జిల్లాలకు తరలించకూడదని, తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సూర్య



# సూపర్‌సిక్స్ హామీలు అమలు చేయాలి

- నిరుపేదలకు 2సెంట్ల స్థలం ఇవ్వాలి
- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను అమలు చేసి నిరుపేదలకు పట్టణాల్లో 2సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3సెంట్ల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు సోమవారం నగరంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు బీసన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మునెప్ప మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా రైతులకు ఏడాదికి రూ.20వేలు, తల్లికి వందనం పేరుతో విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15వేలు, 20లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి నెలకు రూ.3వేలతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నెలకు రూ.1500లు ఇస్తామన్న హామీలు అమలుకు నోచుకోవడం లేదని దీనిని సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అమరావతి, పోలవరం నిర్మాణాలకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో నిధులను కేటాయించి ఇతర ప్రాంతాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలంటే భయమేస్తుందని సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని మరి 40ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తికి హామీ ఇచ్చేటప్పుడు తెలియదా అని ప్రశ్నించారు. అధికారంలో లేనప్పుడు ఒక మాట అధికారం చేపట్టిన తర్వాత ఒక మాటతో ప్రజలను మభ్య పెట్టడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యని అన్నారు. అయితే చంద్రబాబు విధానాలను రాష్ట్ర ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారని తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. సిఎం చంద్రబాబు భయమేస్తుందని చెప్పడం, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సనాతన ధర్మాన్ని నెత్తికెత్తుకొని ప్రజల యోగక్షేమాలను విస్మరించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేనిపక్షంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి చంద్రశేఖర్, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు గిడ్డమ్మ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ఈశ్వర్, నల్లన్న, నగర నాయకులు కోటమ్మ, విజయ, సులోచనమ్మ, వెంకటేశ్వరమ్మ, శివ, ప్రభాకర్, ప్రసాదు, రామాంజనేయులుగౌడ్ పాల్గొన్నారు.

## అపరిశుభ్రంగా మారిన హాస్పిటల్ బాత్‌రూమ్స్

**చాగలమర్రి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న బాత్రూంలో అపరిశుభ్రంగా ఉన్నాయి. వివరాల్లోకెళితే చాగలమరిలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన బాత్రూములను శుభ్రం చేయడంలో జాప్యం ముగించడం వల్ల బాత్రూములు దుర్వాసనకు గురవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా బాత్రూంలను శుభ్రం చేయాలని పలువురు కోరుచున్నారు

## ఫోటో కాల్ పాటించని రేషన్ డీలర్ల పై చర్యలు తీసుకోవాలి



**పాములపాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పాములపాడు లో జూన్ 1 చేపట్టిన రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమానికి రేషన్ డీలర్లు పిలవకుండా పంపిణీ చేయడంపై సర్పంచ్ తన కుమారులతో కలిసి తహసిల్దార్ సుభద్రమ్మకు ఫిర్యాదు చేశారు రూల్స్ ప్రకారం ఆయా గ్రామాలలో సర్పంచుల ద్వారా రేషన్ బియ్యం పంపిణీ జరిగిందని కేవలం దళిత సర్పంచు కాబట్టే పిలవలేదని తహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు కార్యక్రమానికి పిలవని డీలర్లపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు వీరి వెంట ఆర్ ఐ ఖాజాబీ సర్పంచ్ కుమారులు మేకల రాజశేఖర్ మేకల విజయ్ కుమార్ లో ఉన్నారు విషయంపై తహ సిల్దార్ సుభద్రమ్మ మాట్లాడుతూ రేషన్ డీలర్లకు నోటీసులు పంపిస్తామని తెలిపారు

# పెద్దకడుబూరులో దొంగలు హల్ చల్

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండలంలో గత పదిహేను రోజుల నుండి దొంగలు హల్ చల్ చేస్తున్నా పోలీసులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా మండల పరిధిలోని జాలవాడీ గ్రామానికి చెందిన ఓ కౌలు రైతుకు సంబంధించిన వ్యవసాయ బోరు బావుల వద్ద ఉన్న రెండు విద్యుత్ మోటార్లను గత నెల 29వ తేదిన ఎత్తుకెళ్ళినట్లు విశ్వసనీయ సమాచారం. అలాగే భాదితుడు రెండు బోరు మోటార్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించిన విషయంపై పెద్దకడుబూరు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అలాగే ఇటీవల మేకడోనా గ్రామానికి చెందిన ఒక రైతుకు సంబంధించిన వ్యవసాయ బోర్లుబావికి సంబంధించిన కరెంటు వైర్లును ఓదొంగ పట్టపగలే కరెంటు వైర్లును కత్తిరించుకొని తన పొట్టచుట్టు చుట్టుకుంటున్న కరెంటు వైర్లును గమనించిన ఆరైతు ఆదొంగను పట్టుకొని నిలదీయడంతో దొంగ వెంటనే పొట్టుకు చుట్టుకున్న వైర్లును తీయడం జరిగిందని తెలిసింది. అలాగే మేకడోనా. కల్లుకుంట. చిన్నకడుబూరు. నౌలకల్. దొడ్డనకేరి తదితర గ్రామాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లకు వ్యవసాయ బోర్లుకు ఉన్న కరెంటు కాపర్ తీగెలను. వైర్లును కత్తిరించుకొని పోవుడంతో పలువురు రైతులు ఆందోళన చెందుతున్నాట్లు సమాచారం. అలాగే కరెంటుమోటార్లును విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు ఉన్న కాపర్ వైర్లును దొంగలించి ఇతర ప్రాంతాలకు తరలిస్తుసోమ్ము చేసుకుం టారని అయా గ్రామాల రైతులు ద్వారా అందిన సమాచారం. అధేవిధంగా ఇటీవల ముచ్చిగేరి గ్రామంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఇళ్ళకు తాళంవేసిన ఇల్లు లోకి చొరబడి బంగారం. కొంత నగదు దోచుకోవడంతో భాదితులు పెద్దకడుబూరు పోలీసులకు ఫిర్యాదు చేయడం తో వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి పట్టుబడిన దొంగల నుంచి కొంత మొత్తాన్ని రికవరి చేసి నట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనాప్పటికి గ్రామాలలో జరుగుతున్నా దొంగలపై ప్రత్యేక నిఘా ఉంచి మళ్ళీ ఇలాంటి దొంగతనాలు పునరావృత్తం కాకుండా చూడాలని వివిధ గ్రామాల ప్రజలు రైతులు పోలీసు అధికారులను కోరారు. దొంగల నుంచి కొంత మొత్తాన్ని రికవరి చేసి నట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనాప్పటికి గ్రామాలలో జరుగుతున్నా దొంగలపై ప్రత్యేక నిఘా ఉంచి మళ్ళీ ఇలాంటి దొంగతనాలు పునరావృత్తం కాకుండా చూడాలని వివిధ గ్రామాల ప్రజలు రైతులు పోలీసు అధికారులను కోరారు.



## నేటి నుండి సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణీ

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండలంలోని రైతు సోదరులందరికీ నేటి నుండి రైతు సేవ కేంద్రం నందు సబ్సిడీపై వచ్చిన వేరుశనగ విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారి అక్బర్ తెలియజేశారు. కావున విత్తనాలు కావాల్సిన రైతులు రైతు సేవ కేంద్రంను సంప్రదించి రాయితీ వివరాలు ఇలా ఉన్నాయి.పూర్తి క్వింటాం ధర రూ,9,300 రూపాయలు సబ్సిడీ రూ,3,720 రూపాయలు పోతే రైతు క్వింటానికి కట్టవలసిన రూ,5,580 రూపాయలు కట్టాలి. రైతులు రైతు సేవ కేంద్రంకు వచ్చేటప్పుడు పొలం పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్,సెల్ ఫోన్ తప్పని సరిగా తీసుకొని రావాలని తెలిపారు.ఒక్క పాస్ పుస్తకంకు 3 సంచులు మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు.

## మిడుతూరులో గుర్రపు బండి పందాలు

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బ్రహ్మంగారి మఠం వద్ద శ్రీ అభయాంజనేయ స్వామి ప్రతిష్టసందర్భంగా గుర్రం బండి పందాలు నిర్వహించబడినని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కాతా రామచంద్ర రెడ్డి తెలిపారు శ్రీ అభయాంజనేయ స్వామి ఏకశిలా విగ్రహం ప్రతిష్ట కార్యక్రమంలో నాలుగో తేదీన ఉదయం 7 గంటలకు గుర్రం బండి పందాలు బ్రహ్మంగారిమఠం నుండి నందికొట్కూర్ పంచముఖి వేర్ హౌస్ దగ్గర వరకు నిర్వహించబడును మొదటి బహుమతి30తులాల వెండి రెండో బహుమతి 25 తులాల వెండి మూడో బహుమతి 20 తులాలు నాలుగవ బహుమతి 15 తులాలు ఐదవ బహుమతి పదితులాలు ఆరవ బహుమతి 5 తులాల వెండి నిర్ణయించినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కాతా రామచంద్రారెడ్డి తెలిపారు తుది నిర్ణయం కమిటీ వారిదేనని ప్రవేశ రుసుము 300 రూపాయలు చెల్లించి ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరని కోరారు. 9849112802, 9491012424, 8142799909

### హామీలను మరిచి ప్రజలకు
## వెన్నపోటు పొడిచిన టీడీపీ




గోనెగండ్లలో పోస్టల్స్ను విడుదల చేస్తున్న వైసీపీ నాయకులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** ఎన్నికలలో ప్రజలకు హామీలు ఇచ్చి ఎడాది పూర్తి కావస్తున్నా హామీలను అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిన టీడీపీనీ ఇక ప్రజలు నమ్మరని మాజీ ఎంపీపీ మం డల వైసీపీ కన్వీనర్ కేవీ కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్యార్డు వైస్ చైర్మన్ మన్సూర్, తాలుకా బీసీ సెల్ కన్వీనర్ మురళినాయుడు, భాస్కర్రెడ్డి, దోరబాబు అన్నారు. సోమవారం గోనెగండ్లలో వైసీపీ నాయకులు ఈ నెల 4న జరపతలపెట్టిన వెన్నుపోటు దినోత్సవం కు సంబందించిన పోస్టల్స్ను వైఎస్ఆర్ సర్కిల్ నందు వార విడుదల చేశారు. వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చికెన్రాజా, శివరాముడు, పేట అల్లాబాకాష్ గంజహల్లి మహేశ్వరరెడ్డి, గంజహల్లి సర్పంచ్ రాముడు, గంజల్లయ్య, దస్తగిరి, వెంకటేశ్వర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక పనులు చేస్తే చర్యలు తప్పవు

### బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్:** చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తప్పవని బండి ఆత్మకూరు ఎస్ఐ జగన్మోహన్ సుచించారు.సోమవారం మండలంలోని జి లింగాపురం గ్రామంలో ప్రజలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై జగన్మోహన్ మాట్లాడుతూ చట్టవ్యతిరేక పనులకు ఎవరైనా పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో అందరూ కలసి మెలిసి ఉండాలని, చిన్న చిన్న సమస్యలు ఏమైనా వస్తే తమ దృష్టికి తెస్తే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాని గ్రామంలో గొడవలు, కొట్లాటలు వంటి వాటికి పాల్పడితే సహించేది లేదన్నారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని , రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, భూ సమస్యలను అధికారుల సమక్షంలో పరిష్కరించుకోవాలని గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ జగన్మోహన్

## మండలంలో పిజిఆర్ఎస్ నిర్వహణ



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో సోమవారం మండల అధికారులు పిజిఆర్ఎస్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజల నుండి దరఖాస్తులందుకున్న తహశీల్దార్ దరఖాస్తులను నిర్ణత సమయంలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యమానికి ఒక్కే ఒక్క దరఖాస్తు వచ్చినట్టు సమాచారం.

సూర్య



# జిల్లాలో 6 లక్షల మంది యోగాంధ్రకు నమోదు

## – అన్ని కళాశాలల విద్యార్థులను నమోదు చేయించండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమానికి 6లక్షల మంది యోగాంధ్ర యాప్‌లో నమోదయ్యారని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం యోగాంధ్ర–2025పై జిల్లా, మండలస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్వో రామునాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం 8లక్షలుగా నిర్ణయించిన నేపథ్యంలో ఇంటర్, మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ విద్యార్థులను యోగాంధ్ర యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఇప్పటి వరకే జిల్లాస్థాయి, మండలస్థాయి శిక్షకులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణ పొందిన ట్రైనర్లకు ఒక్కొక్కరికి 50మందిని కేటాయించడం జరుగుతుందని వారికి మూడు రోజుల్లో మూడు విడతలుగా శిక్షణ పూర్తి చేయాలని నోడల్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. గ్రామస్థాయిలో ఇప్పటి వరకే గెలుపొందిన వారిని మండలస్థాయికి పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతనెల 31వ తేదీన శ్రీశైలం మహాక్షేత్రంలో 1500మందితో యోగాంధ్ర నిర్వహించడం జరిగిందన్నారు. మహానందిలో 7వ తేదీన యోగాంధ్ర జిల్లా అధికారులు, సిబ్బంది హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 8వ తేదిన 75సంవత్సరాలు పైబడిన వారిని కూడా యోగాంధ్రలో భాగస్వామ్యం చేయాలన్నారు. 16వ తేదీన జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద ఎత్తున యోగాంధ్రలో పాల్గొనాలన్నారు.




యోగాంధ్ర2025పై జిల్లా, మండలస్థాయి అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

**జూన్ 1 నుంచి 30వ తేదీ వరకు మలేరియా మాసోత్సవాలు :** మలేరియాను నిర్మూలన కోసం జూన్ 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహించే మలేరియా నివారణ మాసోత్సవాలు విజయవంతం చేసేలా చూడాలని అధికారులు జిల్లా కలెక్టర్ రాజకుమారి వైద్యాధికారులు ఆదేశించారు. మలేరియా నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం నివారణ మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆదే విధంగా పంచాయతీ రాజ్, మున్సిపల్ సిబ్బంది, పబ్లిక్ హెల్త్, ఆర్‌డబ్ల్యుఎస్, వైద్యాధికారులు అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మలేరియా ప్లాస్మోడియం పరాన్నజీవి మంచి నీటిలో పుట్టి అవకాశం ఉందన్నారు. క్షయ నిర్మూలనకు సంబంధించి రాష్ట్రంలో 2030 నాటికి క్షయ నిర్మూలన లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు 2లక్షల మందికి టిబి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాల నగదు బదిలీకి ఎస్‌బిఐ లింకేజికి తప్పనిసరి అన్నారు.

# అర్జీలను నాణ్యతగా పరిష్కరించండి : సబ్ కలెక్టర్



దివ్యాంగురాలినుండి అర్జీ స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్

**ఆదోని, మేజర్ న్యూస్ :** పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతగా పరిష్కారం అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలను సబ్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ఈ ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలను నేరుగా పర్యవేక్షణ చేసే అవకాశం కూడా ఉందన్నారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏలోని దరఖాస్తులు వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఆదోని మండలం పర్వతాపురం గ్రామానికి చెందిన అయ్యన్నకు సంబంధించి సర్వే నెం. 314/ఏ3లో 0.94 ఎకరాల భూమి కొనుగోలు ద్వారా సంక్రమించింది. భూమి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకం ఉన్నది. ప్రస్తుతం సదరు భూమికి సంబంధించిన ఆన్‌లైన్ ఆడంగల్‌లో వేరే వారిపేరు నమోదైంది. విచారణ జరిపి నా యొక్క పేరును ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఆదోని మండలం కపటి గ్రామంలో సరైన వీధిలైట్ల సదుపాయం లేదని, పారిశుద్ధ్యం లోపించిందని, విచారణ చేసి గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని గ్రామానికి చెందిన శంకర్ అర్జీ సమర్పించారు. కుతూరు మహేశ్వరి పుట్టుకతోనే మూగ, చెవిటి, మతిస్థిమితం కలిగి ఉన్నది. అధికారులు స్పందించి దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని అంబేద్కర్ నగర్‌కు చెందిన నారాయణ అర్జీ సమర్పించారు. పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి బసవేశ్వర సర్కిల్ వరకు ఏటువంటి వీధిలైట్లు లేనందున రాత్రి సమయంలో కాలనీ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారని, అధికారులు స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు దీపక్, ప్రకాష్‌లు అర్జీ సమర్పించుకున్నారు. కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారిణి వసుంధ ర, డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, శ్రీనివాసరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ చేతన్‌ప్రియా, డిఎల్‌డిఓ రమణరెడ్డి, డిఎల్‌పిఓ నూర్జాహాన్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ సత్యవతి, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ షఫీ ఉల్లా, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పద్మజ, ఆర్టీసి డిపో మేనేజర్ మహ్మద్ రఫీ, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ సత్యవతి, ఆర్‌అండ్‌బి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఉప తహశీల్దారు వలి బాష, గుండాల నాయక్, వలి బాష, తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటుదినం విజయవంతం చేద్దాం..

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి పాలన ఏడాదిగా ప్రజలకు అందిస్తాం అన్న సంక్షేమాన్ని అందించకుండా వెన్నుపోటు పొడిచిన కారణంగా మన అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల నాల్గవ తేదిన బుదవారం వెన్నుపోటు దినంగా ప్రజలకు మద్దతుగా కలెక్టరేట్ ముందు దర్నాను విజయవంతం చేద్దాం అని ఎమ్మిగనూరు మండల యువనాయకులు ఎర్రకోట రాజీవ్‌రెడ్డి , గోనెగండ్ల మండల వైకాపా కన్వినర్ కృష్ణారెడ్డి, నందవరం మండలం వైకాపా కన్వినర్ శివారెడ్డిగౌడులు పిలుపునిచ్చారు. సోమవారం వివిద మండల కేంద్రాల్లో వెన్నుపోటుదినం గోడప్రతులను మాజీ ఎంపి, ఎమ్మిగనూరు వైకాపా కన్వినర్ బుట్టారేణుక ఆదేశాల మేరకు విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బుదవారం ఉదయం ఎమ్మిగనూరు పార్టీ కార్యాలయం చేరుకోవాలన్నారు 10 గంటలకు వైఎస్ఆర్ విగ్రహం వరకు ర్యాలీ అనంతరం రాజన్న విగ్రమానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించడం జరుగుతుందన్నారు. అక్కడ నుండి తాశీల్దారు కార్యాలయం చేరుకుని ప్రభుత్వం వెన్నుపోటు విదానాలను ఎండగడుతూ ఆమలుకానీ సూపర్‌సిక్స్ పథకాలపై రాతపూర్వకంగా వినతిపత్రం అందించడం జరుగుతుంది . అక్కడినుండి వైకాపా నేతలు బుట్టాదంపతులతోపాటు ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి, వై రుద్రగౌడులతో పాటు పెద్దెత్తున రాష్ట్ర ప్రజలకు జరుగుతున్న మోసపూరితపాలనపై నిరసన గళం విప్పేందుకు కర్నూలు కలెక్టర్ కార్యాలయంలో జరుగు దర్నాను విజయవంతం చేసుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో కెఆర్ లక్ష్మికాంతరెడ్డి, ముగతి వీరుపాక్షి, సోగనూరు బీమిరెడ్డి, కోటేకళ్లు లక్ష్మన్న , వైకాపా నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



గోడప్రతులను విడుదల చేస్తున్న ఎర్రకోట రాజీవ్‌రెడ్డి

# బీసీ చైతన్య వేదిక రాష్ట్ర కార్యదర్శిగా నందవరం శ్రీనివాస రావు ఏకగ్రీవ ఎన్నిక

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** బీసీ చైతన్య వేదిక రాష్ట్ర కార్యదర్శిగా నందవరం శ్రీనివాస రావు ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. రాష్ట్రంలో రాజ కీయ పార్టీలు ఎన్నికల సమయం లో మాత్రమే బీసీల జపం చేస్తూ అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలను విస్మరిస్తున్నారని, ఆ రాజకీయ పార్టీలకు గుణ పాఠం చెప్పాలన్న లక్ష్యంతో బీసీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో జాతీయ, రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం విజయవాడలోని గాంధీనగర్‌లో ఉన్న ప్రెస్ క్లబ్‌లో నిర్వహించారు. బీసీ చైతన్య కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షుడు వీరపల్లి శ్రీనివాసులు హాజరైన రాష్ట్ర కార్యదర్శిగా నందవరం శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం శ్రీనివాసరావు విలేఖరులతో మాట్లాడుతూ ఏపీలో బీసీలను ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ పార్టీలకు గుర్తుకు వస్తామని, ఎన్నికల అనంతరం బీసీల పరిస్థితి అధోగతిగా మారిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల నుంచి బీసీలను ఏకం చేసి హక్కుల సాధనకు పోరాటం చేసి బీసీలకు న్యాయంగా రావాల్సిన హక్కులను సాధించుకుంటామని అన్నారు. జాతీయ అధ్యక్షుడు శ్రీనివాసులు, రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వరరావులు తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నావంతు బాధ్యతగా బీసీ చైతన్య వేదికను బలోపేతం చేస్తామని అన్నారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్ర కార్యదర్శిని పలువురు అభినందించారు.



రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాసరావును నియమిస్తూ నియామక పత్రం అందజేస్తున్న జాతీయ నాయకులు

# ఎమ్మెల్యే స్పందన బేష్ .. సమస్య పరిష్కారం చెప్పాలికదా

★ బుట్టా రేణుక స్మశాన సమస్యను పట్టికోలేదు ★ కోనేరు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు హిందూ స్మశానవాటిక కబ్జాపై ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి ఆలస్యంగా స్వదించడం మంచితరుణమే అని పొగుడుతూనే టిడిపి మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్రప్రసాద్ మరి సమస్యను ఎలా పరిష్కారం చూపుతాన న్న విషయం ఎదుకు కమిటి సభ్యులకు తెలుపలేకపోయ్యారని ప్రశ్నించారు. సోమవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ ఇటీవల స్మశాన వాటిక పెద్దలతో సమావేశం ఏర్పాటుచేసుకున్న ఈనెల 6వతేదిన మరోమారు చర్చిద్దాం అని తెలపడం వరకు బాగుందన్నారు .పూర్తిగా అక్కడ కబ్జాలకు పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో అనే విషయంతో పాటు సంబందిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇకపోతే వైకాపా ఇంచార్జ్ బుట్టారేణుక హిందూ స్మశానవాటికపై ఎలాంటి స్పంద న తీసుకోకపోవడం దారుణంగా ఉందన్నారు. ఈనెల 6వతేదిలోపు మున్సిపల్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయించి కౌన్సిల్‌లో పొందిన గత ఆమోదాన్ని రద్దుపరచేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.మున్సిపల్ వ్యవహారాల్లో నజీర్ అహమ్మద్ వ్యవమారాలను దూరం ఉంచితే పార్టీ పతిష్టతకు ఎమ్మిగనూరులో ఎంతో దోహదం జరుగుతుందన్నారు. కమీషనర్‌పై ఎమ్మెల్యే సస్పెన్షన్ కోరాలని డిమాండ్ చేశారు.

# 4వ పట్టణ ఇంచార్జ్ సిఐగా శ్రీధర్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఏసిబికి పట్టుబడిన 4వ పట్టణ సిఐ మధుసూదన్ గౌడ్‌ను డిఐజి సస్పెండ్ చేయడంతో ఆయన స్థానంలో తాలుక సిఐగా పని చేస్తున్న శ్రీధర్‌ను 4వ పట్టణ ఇంచార్జ్ సిఐగా నియమించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వుల మేరకు సోమవారం శ్రీధర్ ఇంచార్జ్ సిఐగా అదనపు బాధ్యతలు కేటాయించారు. దీంతో కొత్త సిఐ వచ్చేంతవరకు సిఐ శ్రీధర్ రెండు స్టేషన్లలో విధులు నిర్వహిస్తారని ఎస్పీ తెలిపారు.



# మండలంలో సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండల పరిధి లోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి మండల నాయకులు వినతిపత్రం అందజేశారు. సోమవారం మహానంది మండల నాయకులు క్లస్టర్ ఇన్‌చార్జ్ నరాల చంద్రమౌలీశ్వర్ రెడ్డి, టీడీ పీ మండల అధ్యక్షులు ఉల్లి మధు, శివ, గాజులపల్లి ఆర్ఎస్ సర్పంచు అస్లాం బాషా, తదితర నాయకులు వెలుగోడు మండలంలోని వేల్పనూరు గ్రామంలో ఎమ్మెల్యే నివాసంలో కలిశారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై, ప్రజా సమస్యలపై ఆయనకు తెలియజేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.



ఎమ్మెల్యేను కలిసిన మహానంది మండల నాయకులు

# పథకాలు నిల్.. అభివృద్ధి మాటున అప్పులు ఫుల్



వెన్నుపోటు దినం పోస్టర్లను విడుదల చేస్తున్న వైకాపా నాయకులు, కార్యకర్తలు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలకు మాయమాటలు చెప్పి, అమలుకు సాధ్యంకాని హామిలిచ్చి, సూపర్ సిక్స్ పేరుతో పథకాలన్నీ నేడు రాష్ట్రంలో గల్లంతు అయ్యాయని, ఏడాది కాలంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అప్పుల కూపంగా మార్చిన విజనరీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికే దక్కిందని మండల వైకాపా నాయకులు బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి, దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డిలు అరోపించారు. సోమవారం పట్టణంలోని స్థానిక వైకాపా కార్యాలయం నందు వైకాపా నాయకులతో కలిసి మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 4వ తేదిన నిర్వహించే వెన్నుపోటు దినం కార్యక్రమానికి సంబందించిన పోస్టర్లను వారు విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలకు సంబందించి నేటి ఏ ఒక్క పథకం అమలు కాలేదని, ఏడాది కాలం పూర్తి అయినా ఇంతవరకు ఒక్క పథకానికి నాంది పలకలేదని, కాని ఆంధ్రప్రదేశ్

**రాష్ట్రంలో ఎక్కడా కానరాని సూపర్ సిక్స్ పథకాల అమలు ఏడాది కాలంలో ఏపి రాష్ట్రాన్ని అప్పుల కూపంగా మార్చిన ఘనత సిఎం చంద్రబాబుదే.....**

రాష్ట్రంలో అభివృద్ధి చేస్తామంటూ సిఎం చంద్రబాబు మాత్రం సంవత్సర కాలంలోనే దాదాపు లక్షల కోట్ల మేర అప్పులు చేశారన్నారు. కేవలం ఒక్క అమరావతి పేరును అడ్డంపెట్టుకొని ఆంధ్రప్రదేశ్ ప్రజల కడుపులు కొడుతున్నారని, సిఎం చంద్రబాబు కేవలం ఆయన రాజకీయ స్వార్థం కోసమే అప్పులు చేస్తూ, ప్రజలపై పన్నుల పేరుతో అధిక భారం మోపుతున్నారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వైకాపా అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 4వ తేదిన వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో చేపట్టాలని ఇచ్చిన పిలుపులో భాగంగా పత్తికొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ఆధ్వర్యంలో పత్తికొండ నియోజకవర్గ కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ చేసి, నిరసన వ్యక్తం చేయడం జరుగుతుందని, కావున వెల్దుర్తి మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దాదిపోగు సుంకన్న, సర్పంచ్ ముత్యాల శైలజ, ఎస్.పెరేముల సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి, శరభారెడ్డి, కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, గట్టు ఆరీఫ్, నర్సాపురం కృష్ణారెడ్డి, బుక్కాపురం శంకర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, కృష్ణాపురం ఎల్లస్వామి, చక్రపాణిరెడ్డి, విక్రమ్‌సింహారెడ్డి, మాజీ ఎంపిటిసి సుంకిరెడ్డి, వెంకటేశ్వర్లు, కమలాకర్, అనకల బాలాజీ, శేఖర్‌చౌదరి, గోవర్ధనగిరి రంగన్న, ముత్యాల దేవరాజు, రహిమాన్, సుమన్, నరేంద్రనాయుడు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధవహించాలి

## – డిప్యూటీ సూపరింటెండెంట్ డా. శ్రీరాములు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** పిల్లల పెరుగుదల విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరాములు అన్నారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంకర పాదాలపై, పిల్లల పెరుగుదల విషయంలో తల్లిదండ్రుల శ్రద్ధ అవసరమన్నారు. తల్లిదండ్రులు నిరంతరం పిల్లలలోని అనేక లోపాల గురించి ఆందోళన చెందుతుంటారని వాటిలో కొన్నింటిని తాత్కాలికంగా నిర్లక్ష్యం చేస్తారన్నారు. చాలా మంది తల్లిదండ్రుల్లో చిన్న పిల్లల్లో వచ్చే సమస్యలపై అవగాహన లేకపోవడం వల్ల వాటిని ఆలస్యంగా గుర్తిస్తారన్నారు. చికిత్సలో జాప్యం వలన పిల్లలు విలువైన బాల్యాన్ని ఆనందంగా గడపలేకపోతారన్నారు. పుట్టుకతో వచ్చే సమస్యలను తొందరగా గుర్తిస్తే సర్జరీతో లేదా సర్జరీ లేకుండా తగ్గించుకోవచ్చన్నారు. పిల్లలు నడుస్తున్నప్పుడు ఇబ్బంది పడడం, తరచుగా పడిపోవడం లేదా పరిగెత్తడంలో ఇబ్బంది ఉంటే ఆలస్యం చేయకుండ వైద్యులను సంప్రదించాలని తెలిపారు.



పిల్లలకు కేక్‌ను తినిపిస్తున్న వైద్యులు

కర్నూలు హెల్ప్ లైన్ క్యూర్ ఇండియా కౌన్సిలర్ రేష్మ, 880015588, ఏపి హెల్ప్‌లైన్ 8800020503ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సృజన, ఫిజియోథెరపిస్ట్ ప్రవీణ, మేనేజర్ ఇర్ఫాన్, ఫ్లోరోసిన్ కన్సల్టెంట్ సుధాకర్, ప్రోజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# వయో వృద్ధులకు, దివ్యాంకులకు రేషన్ సరుకులు సక్రమంగా అందించాలి



ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** వయో వృద్ధులకు, దివ్యాంగులకు రేషన్ షాపుల ద్వారా రేషన్ సరుకులు సక్రమంగా అందేలా చూడాలని డిసేబుల్డ్ రైట్స్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి అన్నారు. సోమవారం రేషన్ షాపుల ద్వారా రేషన్ సరుకులు డీలర్ల ద్వారా అందించే విధంగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని డిసేబుల్డ్ రైట్స్ అసోసియేషన్ ఏపీ తరుపున సీఎం నారా చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రేషన్ డీలర్ల ద్వారా ఇంటింటికి వెళ్ళి వయోవృద్ధులకు, దివ్యాంగులకు రేషన్ సరుకులు సక్రమంగా అందించాలని, ఆయా వార్డు, గ్రామ సచివాలయాల అడ్మిన్ల పర్యవేక్షణలో వీఆర్వోల సహకారంతో నిర్లక్ష్యం వహించకుండా అర్హులైన వారందరికీ న్యాయం చేయాలని కోరారు. అనంతరం నంద్యాల పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సీ.విశ్వనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కిరణ్‌కుమార్, సభ్యులు బాల తిమ్మయ్య, అబ్దుల్ హమీద్, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణంపై ప్లాస్టిక్ కాలుష్య ప్రభావాన్ని తగ్గించాలి

## – కలెక్టర్ పి రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** పర్యావరణంపై ప్లాస్టిక్ కాలుష్య ప్రభావాన్ని తగ్గించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ కాలుష్య నివారణకు సంబంధించి వాల్ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు సమాజంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించే దిశగా అడుగులు వేయాలన్నారు. పర్యావరణానికి హాని చేకూర్చే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను ప్రభుత్వం నిషేధించడం జరిగిందన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రతి ఏడాది కొత్త థీమ్‌తో జరుపుకుంటారని ఈసారి ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2025 థీమ్ ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడమన్నారు. ఈ కార్యక్రమంలో జెసి నవ్య, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కలెక్టర్

# ప్రభుత్వ వైద్యశాల ఇన్ గేటు ప్రారంభం



గేటును ప్రారంభిస్తున్న ఇంచార్జ్ సూపరింటెండెంట్ శ్రీరాములు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని ఇన్ గేటును ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్ శ్రీరాములు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండ ఇన్ గేట్ మరియు ఔట్ గేట్‌లు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఔట్ గేట్ మరియు ఇన్ గేట్ ద్వారా రోగుల సేవలను ప్రతిష్టంగా అమలు చేయాలని సెక్యూరిటీ సిబ్బందికి ఆదేశించారు. అలాగే ఆసుపత్రికి వచ్చే రోగులకు పార్కింగ్ వెహికల్ లొకేషన్ ఐడెంటిఫికేషన్ చేసినట్లు తెలిపారు. ఎక్కడబడితే అక్కడ పార్కింగ్ చేయకుండ చర్యలు తీసుకోవాలని సెక్యూరిటీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఓ డా. వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్ డా. కిరణ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

## – నగరపాలక కమీషనర్ రవీంద్రబాబు




ప్రజా ఫిర్యాదులు తీసుకుంటున్న కమీషనర్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు ఇస్తున్న సమస్యలకు సత్వరమే పరిష్కార చర్యలు తీసుకోవాలని నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయలలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 16అర్జీలు వచ్చాయి. అర్జీదారుల సమస్యలను అడిగి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమీషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ ఎస్ఈ శేషసాయి, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓబులంపల్లిలో పావన లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్ట



పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే గంగుల,భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మండలంలోని ఓబులంపల్లె గ్రామంలో సోమవారం శ్రీ పావన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పున: ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితులు వెల్లాలశేషయ్య శర్మ ఆధ్వర్యంలో కొలనుభారతి ఆశ్రమ పీఠాధిపతి ఆశీస్సులతో ప్రతిష్ట నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి, తాలూకా వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనాలతో పాటు స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రాచంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, పత్తి తులసిశ్వర్ రెడ్డి, అంబటి మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులకు స్వాగతం



పతకాలు సాధించిన విద్యార్థులను సన్మానించిన అకాడమీ నిర్వాహకులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బాక్సింగ్ క్రీడాకారులు 15 మంది విద్యార్థులు పాల్గొనగా ఇందులో 11 బంగారు పతకాలు సాధించడంతో సంతోషం వ్యక్తం చేశారు. అదే విధంగా బెస్ట్ ఫైటర్ అవార్డుతో పాటు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించినందుకు అధ్యక్షులు మద్దిలేటి, అకాడమీ ఐ కోచ్ ఫయాజ్ ఏబి అకాడమిలో అభినందన కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేసి పథకాలు సాధించిన విద్యార్థులకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్గదర్శి స్కూల్ కరస్పాండెంట్ కరుణాకర్ హాజరై మాట్లాడుతూ క్రీడాకారులకు చదువుతోపాటు క్రీడలు చాలా ముఖ్యమైనవనీ, ఉద్యోగస్తులకు క్రీడలతో పాటు వ్యాయామం చాలా ఉపయోగకరమని సూచించారు. క్రీడలకు సహకారం అందించిన తల్లిదండ్రులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసిన అధ్యక్షులు మద్దిలేటి క్రీడాకారులకు ఎప్పటికీ నా మద్దతు ఉంటుందని తెలిపారు.

## నిరసన కార్యక్రమాన్ని
# విజయవంతం చేయండి

**పాములపాడు మేజర్ న్యూస్ :** ఈ నెల నాలుగో తేదీన నందికొట్కూరు నియోజవర్గంలో ఈనెల నాలుగవ తేదీన వైసిపి నందికొట్కూరు నియోజ వర్గ ఇన్చార్జి డాక్టర్ దారా సుధీర్ ఆధ్వర్యంలో చేపడుతున్న వెన్నుపోటు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ధార సుధీర్ కార్యకర్తలను కోరారు సోమవారం ఆ పార్టీ మండల అధ్యక్షులు టిఎన్ఆర్ నాగరాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ప్రజలకు ఇచ్చిన పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేపడుతున్న



వెన్నుపోటు దిన కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోట్ల చంద్రారెడ్డి, ఎంపీటీసీలు బషీర్ అహ్మద్, సురేష్ కోఆపేడ్ సభ్యుడు ముర్తుజావలి, బాల సుబ్బారెడ్డి పెద్ద మల్లారెడ్డి జబ్బర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భూసార పరీక్షలు చేయించండి - పంట మార్పిడి చేయండి : వ్యవసాయ శాస్త్రవేత్తలు



విత్తనాల దుకాణాలను తనిఖీ చేసిన

**చాగలమర్రి మేజర్ న్యూస్ :** కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ మరియు భారత వ్యవసాయ పరిశోధన మండలి సంయుక్తంగ కృషి విజ్ఞాన కేంద్రం యాగంటిపల్లె శాస్త్రవేత్త బాలరాజు అద్వర్యం లో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం చాగలమర్రి మండలం లోని ము త్యాలపాడు, కదిరి పురం తండా మరియు పెద్ద వంగలి గ్రామాల నందు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో శాస్త్రవేత్తలు ఖరీఫ్ ముందు చేపట్టాల్సిన సన్నద్దత కార్యక్రమాలపై వివరించారు. భూసారా ఆధారిత ఎరువుల యాజమాన్యం మరియు ప్రస్తుతం పంటల్లో వేయాల్సిన ఎరువుల మొతాదును వివరించారు. ,పచ్చి రొట్ట పైర్లు, జీవ నియంత్రణ పద్ధతులు పాటించి, నాణ్యమైన విత్తనాలను వాడి అధిక దిగుబడులు పొందాలన్నారు. సస్యరక్షణ చర్యలైన విత్తన శుద్ధి పై అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ అందిస్తున్న ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఉద్యాన పంటల్లో ప్రస్తుతం చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. మేలైన పశు పోషణ యాజమాన్యం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఐ సి ఏ ఆర్ – ఐ. ఐ. ఎమ్. ఆర్. శాస్త్రవెత్త డాక్టర్ శ్రీనివాస్, కేవీకే శాస్త్రవెత్త డి బాలరాజు , చాగలమర్రి మండల వ్యవసాయ అధికారి, రంగ నేతాజీ, డి ఆర్ ఎస్ నంద్యాల ఏడిఏ చెన్నయ్య ప్రభావతమ్మ , పశు సంవర్ధక శాఖ డాక్టర్ దీపా కుమారి, హరిబాబు, ఏపీ సీఎం ఎఫ్ నరేస్ వ్యవసాయ సిబ్బంది నవీన్ కుమార్ రెడ్డి, ఉమా, జయకృష్ణ, సర్పంచులు మరియు రైతులు పాల్గొన్నారు.

# నేటి నుంచి శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మిడుతూరు లోని బ్రహ్మంగారి మఠం వద్ద 40అడుగుల ఏకశిలా శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు కాతా రామచంద్రారెడ్డి, మరియు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు మూడో తేదీ ఉదయం గోపూజ గణపతి పూజ పుణ్యాహ వాచనా మాతృగా పూజ ప్రాసనము కలశ స్థాపన యాగమంటపదేవత ఆవాహనము ప్రతిష్ట మూర్తులకు పంచామృతం అభిషేకం మంగళహారతి తదితర పూజలు నిర్వహిస్తామని ఆలయ పూజారులు తెలిపారుజూన్ 4 5వ తేదీలలో 40 అడుగుల ఏకశిలా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ , కమిటీ సభ్యులు కాతరామచంద్రారెడ్డి ,భూమా కృష్ణమోహన్ శెట్టి శ్రీనాథ్ రెడ్డి తూవ్వ రామనాగేశ్వర్ రెడ్డి జమాల్ భాష కోరారు.



## వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి



వినతిప్రతం అందచేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో సోమవారం స్థానిక సాంఘీక సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ శివారెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా సోమన్న మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని, విద్యార్థులకు తాగునీటి సదుపాయం, గదులలో లైట్లు, ఫ్యాన్లు, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. విద్యార్థులకు ట్ర ంకు పెట్టెలు, పుస్తకాలు, బట్టలు సకాలంలో అందించాలని, గత కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలన్నారు. ఎక్కువ విద్యార్థుల ఒత్తిడి ఉండి హాస్టల్ సీటు ఇవ్వలేని పరిస్థితులు ఉన్నచోట మరొక హాస్టల్‌ని నెంబర్–2గా ఏర్పాటు చేయాలన్నారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షలలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు ఎస్ అభి, నాయకులు కృష్ణ, కుష్యంత్, మను తదితరులు పాల్గొన్నారు.

# బాల బ్రహ్మేశ్వర స్వామి విఙ్ఞేశ్వర స్వామిభూముల వేలం

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మేద్చుల్ మండల పరిధిలోని చెరుకు చర్ల గ్రామంలో బాల బ్రహ్మేశ్వర స్వామి మరియు విఙ్ఞేశ్వర స్వామి భూముల వేలంపాట ఏడో తేదీ నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు ఆలయ అధికారులు తెలిపిన మేరకు బాలబ్రమేశ్వర స్వామి విఙ్ఞేశ్వర స్వామిఆలయం హక్కు అనుభవంలో ఉన్న సుమారు 13.64ఎకరాల వ్యవసాయ భూములు కౌలు వేలంపాట ఈనెల 7న ఉదయం 10 గంటలకు దేవాలయం వద్ద నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి ఈవో మోహన్, ఆలయ పూజారి కస్తూరయ్య తెలిపారు. వ్యవసాయ భూములు రెండు సంవత్సరాలు కౌలుకోసం టెండర్ కమ్ బహిరంగ వేలంపాట గ్రామస్థులు సమక్షంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నా రు. ఆసక్తి గల రైతులు 2 వేలు రూపాయలు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు

# ఈ నెల 4న వెన్నుపోటు దినోత్సవం



**గూడూరు మేజర్ న్యూస్:** ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తూ గట్టి హెచ్చరికను ఇచ్చేందుకు గాను ఈ నెల 4న వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సోమవారం నగర పంచాయతీ వైస్ చైర్మన్ పి.ఎన్ అస్లాం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆదిమూలపు సతీష్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అవుతున్న ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంగా అబద్ధాలు మోసాలతో పాలన సాగిస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి అభివృద్ధి మరచి మోసం చేయడం పట్ల ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ కార్యక్రమాన్ని తలపెట్టనున్నామన్నారు. గూడూరులో నాలుగవ తేదీన స్థానిక వైయస్సార్ సర్కిల్ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ఎత్తున ర్యాలీగా వెళ్లేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు. కావున నియోజకవర్గంలోని మండల కేంద్రాలు, గ్రామాల నుంచి భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జె. వెంకటేశ్వర్లు, మున గాల సర్పంచ్ గోపాల్, నాయకులు రామాంజనేయులు, దౌల, మహేశ్వరరెడ్డి, ఎల్లారెడ్డి, సత్యాలు, మాధవస్వామి, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీలు,ఇల్లు స్థలాలు అమలు పై సిపిఐ ధర్నా




**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిపిఐ మండల కార్యదర్శి బోయవీరేష్ సోమవారం తాసిల్దార్ ఆఫీస్ ఎదుట అద్వర్యంలో స్థానిక తాహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ రైతు సంఘం నాయకులు మబ్బు ఆంజనేయ. గత ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణా ప్రాంతాల్లో మూడు సెంట్లు చోప్పున ఇల్లు స్థలాలు కేటాయించాలని ఒక్కొక్క ఇంటికిరూ 5 లక్షలు నిధులు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఎంగా చంద్రబాబు పరిపాలన చేపట్టి దాదాపు ఏడాది కావస్తుంది నాడు ఎన్నికలు సమయంలో ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని. అలాగే తల్లికి వందనం. అన్నదాత సుఖీభవ లాంటి పథకాలు వెంటనే అమలు చేయాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. అనంతరం తాహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి కుమ్మరి చంద్ర. %ఖఅఎట% తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్. గోపాల్ హనుమంతు. ముక్కన్న. అడివప్ప గిడ్డయ్య. కల్లుకుంట వీరేష్. ఆంజనేయ్యు తదితరులు పాల్గొన్నారు

# సూపర్‌సిక్స్ పథకాలు అమలు చెయ్యాల్సిందే..

- పేదలకు ఇంటినిర్మాణాలు చేపట్టాలి
- కూటమి నేతలకు తగినమూల్యం తప్పదు.. సిపిఐ



తాశీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న సిపిఐ నాయకులు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** పాలన చేపట్టి ఏడాది కాలం గడిచినా ప్రజలకు అందిస్తాంఅన్న సూపర్‌సిక్స్ హామీలను గాలికి వదిలిన కూటమి పాలకులకు గుణపాఠం తప్పదని , పేదలకు ఇంటినిర్మాణాలు చేపట్టకపోతే తగిన సమయంలో మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని సిపిఐ కార్యదర్శి రంగన్న , మహిళా నాయకురాలు ఈరమ్మ, మండల నాయకులు రాజీవ్‌లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం సిపిఐ ఆద్వర్యంలో ప్రజల పక్షాన చేపట్టిన దర్నా పెద్దెత్తున జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంటు స్థలం అందించి గృహనిర్మాణాలు చేపట్టి పేదలకు గూడు అందించాలని డిమాండ్ చేశారు. పెలదలకు ఇళ్లు నిర్మించి ఇస్తామన్న మాటీని ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకోలేకపోయ్యారని ఆరోపించారు. తల్లికి వందం ఎక్కడ అమలు చేశారని, మహిళలకు ఉచితబస్సు తుస్సు మనిపించడం సబబుకాదన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఎక్కడ ఇస్తున్నారు, ఉన్న ఉద్యోగుల కడుపుకొడుతున్నారని విమర్శించారు. ఇచ్చిన ఆరు హామీలను అమలుపరచడం చేతకానా కూటమి పాలనకు రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. అనంతరం తాశీల్ధార్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యకర్మంలో సమీవుల్లా, బజారి, దాదావలి, మల్లికార్జునగౌడు, తిమ్మగురుడు, వీరేష్, విజయేంద్ర, ఖాజా, ఇస్మాయిల్, నరసప్ప, నరకసింహా, సుంకన్న, నాగరాజు, రాఘవేంద్ర, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పి
# ఇప్పుడేం చేస్తున్నారు

- నందికోట్కూరు వైసీపీ ఇన్‌చార్జి ధార సుధీర్

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** అధికారంలోకి రావడానికి ప్రజలకు సూపర్ సిక్స్ పథకాల ఆశ చూపి, ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన టీడీపీ పథకాలు అమలు చేయకుండా ఏం చేస్తుందని నందికోట్కూరు నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి ధార సుధీర్ అన్నారు. సోమవారం మండలంలోని 80–బన్నూరు గ్రామంలో 4వ తేదీన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టుతున్న వెన్నుపోటు కార్యక్రమ పోస్టర్లు గ్రామంలోని వైఎస్ఆర్ విగ్రహం ఎదుట వైసీపీ ఇన్‌చార్జి దార సుధీర్, మండల వైసీపీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం గ్రామ నాయకులు మద్దిలేటిరెడ్డి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర ప్రజలు వెన్నుపోటు దినం జరుపుకోవడానికి గల ముఖ్య కారణాలు 2024 ఎన్నికల ప్రచారంలో రూ.14 లక్షల కోట్ల అప్పులు చేశారని, నాకు సంపద సృష్టించడం తెలుసునని గద్దెనెక్కిన పెద్దవారు సంపద సృష్టి దేవుడెరుగు ఒక్క బటన్ నొక్కలేకపోతున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఆ నాడు చేసిన అప్పు కేవలం రూ.3లక్షల 30 వేల కోట్లేనని ఆయన గుర్తుకు చేశారు. వాలెంటర్ వ్యవస్థతో ప్రజల ఇంటి వద్దకే పాలన అందించిన వైసీపీ ప్రభుత్వాన్ని తప్పుబట్టి ఎన్నికల ప్రచారం వాలెంటర్లకు రూ.10 వేల జీతం ఇచ్చిన వారి ఉద్యోగాలు తీసి వేయమని మాటలు పలికిన ఎన్‌డీఏ నాయకులు ఇప్పుడు వాలెంటర్ల మాటనే మరిని ఏమి సమాధానం చెబుతారని ఆయన అన్నారు.


వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ధార సుధీర్

సూపర్ సిక్స్ మ్యానిఫెస్టో మాకు క్లియర్ అని చెప్పి ఆరు నూరు అయినా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెప్పిన వాళ్ళు ఇప్పుడేం చేస్తున్నారని అన్నారు. 20 లక్షల ఉద్యోగాలు యువతకు కల్పిస్తామని చెప్పి ప్రతి ఏటా జనవరి 1వ తేదీన జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పిన నాయకులు ఎక్కడా అని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రభుత్వ పెద్దలు గద్దెనెక్కినాక కరెంటు చార్జీలు పెంచి దానికి కారణం జగన్‌మోహన్‌రెడ్డి అని చెప్పుకోవడం సిగ్గుచేటని, ఇలా ఎంత కాలం వ్యవస్థల్లో మ్యానేజ్ చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను మోసం చేసి వెన్నుపోటు పొడుస్తారని ఆయన అన్నారు. దానికి ప్రజలను వెన్నుపోటు పొడిచిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా 4వ తేదీన నందికోట్కూరు పట్టణంలో నిర్వహించే వెన్నుపోటు కార్యక్రమానికి భారీగా తరలి వచ్చిన విజయవంతం చేయాలని వైసీపీ నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ జగదీశ్వరరెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలేశ్వరరెడ్డి, జూపాడుబంగ్లా వైసీపీ నాయకులు నాగార్జునరెడ్డి, మద్దిలేటిరెడ్డి, గోపాల్‌రెడ్డి, నరేశ్వరరెడ్డి, తరుణ్‌కుమార్‌రెడ్డి, దినేష్, కృష్ణ, మద్దిలేటి, పుల్లయ్య, ఎర్రన్న, విజయ్, మల్లయ్య, సురేష్, మోక్షం, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా.. వ్యక్తి మృతి



**బనగానపల్లి రూరల్ మేజర్‌న్యూస్ :** బనగానపల్లి మండల పరిధిలోని పలుకూరు సోమవారం నాడు ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. బేతం చెర్ల మండలం బుగ్గాని పల్లి గ్రామానికి చెందిన చాకలి నాగేష్ ప్రతిరోజు పలుకూరు గ్రామానికి ట్రాక్టర్లో నా పరాయి తరలించడానికి పనికి వచ్చేవాడు అయితే సోమవారం నాడు నాపరాయి లోడుతో ట్రాక్టర్ పై వెళ్తుండగా డ్రైవర్ అటుగా వచ్చిన బైకును తప్పించబోయి అదుపుతప్పి ట్రాక్టర్ ట్రాలీ బొల్తాపడగా అందులో ఉన్న చాకలి నాగేష్ మృతి చెందాడు మృతుడికి భార్య ఓ కుమారుడు ఓ కుమార్తె ఉన్నారు.

## క్షయవ్యాధి నిర్ధారణ క్యాంపు ఏర్పాటు



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం నందు సోమవారం క్షయ (టిబి)నిర్ధారణ పరీక్షలు నిర్వహిం చారు.ఈక్యాంపు సి.బెళగల్ డివిజన్ క్షయ (టిబి) సూపర్వైజర్ ఆధ్వ ర్యంలో 104సిబ్బంది అరవై ఏండ్లుపై వారికీ క్షయ (టిబి) నిర్ధారణ కోసం గళ్ళ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ డిఎంఎచ్ఓ మాట్లాడుతూ టిబి వ్యాధిని క్రమం తప్పకుండా వైద్యుల సూచన మేరకు అరునెలల పాటు మందులు వాడితే నయం చేయ వచ్చని తెలిపారు. జిల్లా టిబి విభాగ అధికారి, ఎయి డ్స్ విభాగ అధికారి,మండల పిఎచ్సి డా,, మిథున్ రెడ్డి,ఎంఎల్ఎచ్పిలు,ఏఎన్ ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన ఆపరేషన్ విజయవంతం చేసిన అమీలియో వైద్యులు




**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ ః** కర్నూలులోని అమీలియో ఆసుపత్రిలో ఆరుదైన గుండె ఆపరేషన్ చేశారు. కర్నూలు జిల్లా దేవనకొండ మండలం పి కోటకొండ గ్రామానికి చెందిన కౌలుట్లమ్మకు గుండెలో మూడు రంధ్రాలు బ్లాక్ అవ్వగా అమీలియో ఆసుపత్రి డాక్టర్ బావాజి బృందం అ్యంత క్లిష్టమైన ఆపరేషన్ చేసి మూడు రంధ్రాలను సరిచేశారు. ఈ ఆపరేషన్ చేసేందుకు 8గంటల సమయం పట్టిందని అమీలియో ఆసుపత్రి అధినేత డాక్టర్ ప్రసాద్ తెలిపారు. ఆపరేషన్ విజయవంతమై పేషెంట్ పూర్తిగా కోలుకున్నందున నేడు డిశ్చార్జ్ చేశామన్నారు. క్లిష్టమైన ఆపరేషన్‌ను ఆరోగ్య శ్రీ కింద ఉచితంగా చేశామన్నారు. ఇలాంటి ఆపరేషన్లు హైదరాబాద్, బెంగళూరు లాంటి నగరాల్లో కార్పొరేట్ ఆసుపత్రుల్లో చేస్తారని అలాంటి ఆపరేషన్ కర్నూలులో చేసి విజయవంతం అయినందున డాక్టర్ బావాజీ బృందాన్ని ఆసుపత్రి యండి డాక్టర్ ప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బావాజీ, డాక్టర్ అనిల్ కుమార్ తదితరులున్నారు.

## సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలి సిపిఐ డిమాండ్



తహశిల్దార్ కార్యాలయం ఎదుట దర్నా చేస్తున్న సిపిఐ

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి టి.కృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక తహశిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ రాష్ట్రస్థాయి పిలుపులో భాగంగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండల కార్యదర్శి టి.కృష్ణ మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలలో భాగంగా గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేదలకు 3సెంట్లు, పట్టణాలలోని నిరుపేదలకు 2సెంట్ల ఇంటి స్థలంతో పాటు, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల నగదు మంజూరు చేయాలన్నారు. అలాగే ఖరీఫ్ సీజన్‌లో రైతులకు రూ.20వేలు ఇస్తామని మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తక్షణమే సూపర్ సిక్స్ పథకాలను అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి, గిరి, వ్యవసాయ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమధులు, చిన్న వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు అనీల్, రైతు సంఘం జిల్లా నాయకులు పరమేష్‌రెడ్డి, సిపిఐ నాయకులు గిడ్డయ్య, సీమోను సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** టీబీ(క్షయ) వ్యాధి అంటువ్యాధి కావడతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు రంగారవల్లి, డివిజన్ టీబీ సూపర్ వైజర్ వేణుగోపాలచారి, ఎంపీడీవో మణిమంజరి అన్నారు. సోమవారం మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామం నందు సచివాలయంలో 60 ఏళ్లు పైబడి బీపీ, సుగర్, ఆయాసం, దగ్గు లక్షణాలు ఉన్న వారికి గళ్ల పరీక్షలు చేశారు. వారి నుంచి తీసిన గళ్లను ల్యాబ్ కు పరీక్ష నిమిత్తం పంపామని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ హెచ్ కైరవాడి గ్రామంలో 22 మందిని అనుమానిత క్షయ వ్యాధి రోగులుగా గుర్తించామని తెలిపారు. ప్రభుత్వం టీబీ ముక్తభారత్ అబియాన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని సోమవారం నుంచి ప్రతి గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసినట్లు తెలి పారు. ఈ కార్యక్రమం 100 రోజుల పాటు ప్రతి గ్రామంలోని సచివాలయంలో జరుగుతుందన్నారు. ఆ సచివాలయ పరిధిలోని చేసి వ్యాధి నిర్ధారణ అయితే ఆరోగికి ఆరు నెలలు ఉచితంగా మందులు అందజేస్తారన్నారు. అలాగే ఫోషకాహరం కోసం ప్రభుత్వం నెలకు రూ.1000 చెల్లిస్తుందన్నారు. టీబీ(క్షయ) వ్యాధి అంటువ్యాధి కావడంతో రోగుల పట్ల జా గ్రత్తగా ఉండాలన్నారు. మంగళవారం కున్నూరు, బుధవారం ఐరన్బండ, శుక్రవారం పుట్టపాశం గ్రామాలతో పాటు పలు గ్రామాలలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. కావున ఆనారోగ్యంతో ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పోస్ట్‌ఆఫీస్‌లో.. ఆన్లైన్ సేవలను వినియోగించుకోవాలి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పోస్ట్ ఆఫీస్ నందు లభించే ఆన్లైన్ సేవలను ఆళ్ళగడ్డ సబ్ డివిజన్ ప్రజలు వినియోగించుకోవాలని ఆళ్లగడ్డ పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ రామనాద్ కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎవరికైతే ఆన్లైన్ ఖాతా సైలెంట్ అయివున్న, లేకపోయినా కేవలం రెండు వందల రూపాయలకే మీ గ్రామం లో వున్న పోస్టుమాస్టర్ ని స్వంత మొబైల్ మరియు ఆధార్ తో కలసినట్లైతే కేవలం 5 నిమిషాల్లో అకౌంట్ ఓపెన్ చెయ్యడం జరుగుతుందని తెలిపారు. ఆన్లైన్ ఖాతా వున్నా %చీూజ×% లింక్ లేని వారు వెళ్ళీ సులభంగా లింక్ చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉపాధి కూలీలకు వారి ఖాతాలకోసం పోస్ట్ ఆఫీస్ ను సంప్రదించ వలసిందిగా ఆయన కోరారు.

## మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు శిక్షణ కార్యక్రమం

**బనగానపల్లి రూరల్ మేజర్‌న్యూస్ :** బనగానపల్లె ప్రభుత్వ పాఠశాలలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు ( కుక్కం హెల్పర్స్) కు సోమవారం నాడు బనగానపల్లి పట్టణంలో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం భోజనం పథకానికి త్రిసభ్య కమిటీ అయినా బనగానపల్లి తాసిల్దార్ మండల ఎంపీడీవో విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన భోజనాన్ని మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని నాణ్యత ప్రమాణాలకు పాటించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు రాయలసీమ సలాం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



సూర్య

మంగళవారం | 03 జూన్ 2025

# నాల్గవ పట్టణ సిఐ జైలుకు తరలింపు

- ఏసిబి సోదాల్లో లభించని ఆదాయానికి మించిన ఆస్తులు
- సిఐని సస్పెండ్ చేసిన డిఐజి





సస్పెండ్ అయిన సిఐ మధుసూదన్ గౌడ్, హెడ్ కానిస్టేబుల్ (ఫైల్‌ఫోటోలు)

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఏసిబికి పట్టుబడిన నాల్గవ పట్టణ సిఐ మధుసూదన్ గౌడ్, హెడ్ కానిస్టేబుల్ రవి కుమార్‌లను ఏసిబి డిఎస్పీ సోమన్న విచారణ జరిపి కోర్టు ముందు హాజరు పరచగా జడ్జి 14 రోజుల రిమాండ్ విధించడంతో వారిని సోమవారం జిల్లా జైలుకు తరలించారు. ఆదివారం రూ.80వేలు లంచం తీసుకుంటూ ఏసిబికి పట్టుబడిన సిఐ మధుసూదన్ గౌడ్, హెడ్ కానిస్టేబుల్ రవికుమార్‌లను అదుపులోకి తీసుకున్న ఏసిబి డిఎస్పీ సోమన్న రాత్రి నుంచి సోమవారం సాయంత్రం వరకు ఇద్దరి ఇళ్లలో సోదాలు జరుపగా ఆదాయానికి మించిన ఆస్తులు ఏమీ పట్టుబడకపోవడంతో వారిని జిల్లా ఏసిబి కోర్టులో ప్రవేశపెట్టారు. పూర్తి ఆధారాల తో పట్టుబడిన సిఐ, హెడ్ కానిస్టేబుళ్లకు ఏసిబి జిల్లా జడ్జి రిమాండ్ విధించారు. దీంతో వారు ఇరువురిని పంచ లింగాల వద్దనున్న జిల్లా జైలుకు తరలించారు.

**సిఐ, హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్ :-** నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో లంచం తీసుకుంటూ పట్టుబడిన సిఐ మధుసూదన్ గౌడ్, హెడ్ కానిస్టేబుల్ రవి కుమార్‌లను డిఐజి కోయ ప్రవీణ్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఓ కేసు విషయంలో భాదితుడి నుండి రూ.80వేలు లంచం తీసుకుంటుండగా ఏసిబికి పట్టుబడి అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సస్పెండ్ చేయాలని డిఐజికి సిఫారసు చేయడంతో డిఐజి సస్పెండ్ చేశారు.

# పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

- ఫ్యాక్టరీలో వైసిపి పెత్తనంపై ఎమ్మెల్యే ఆగ్రహం
- ఫ్యాక్టరీని నడపడం చేతకాకపోతే వెళ్లిపోండి
- ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి



పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం కార్మికులు,నిరుద్యోగులు,ప్రజలు గేటుకు తాళం వేసి ఆందోళన చేపట్టారు.కార్మికుల ఆందోళనకు ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి సంఘీభావం తెలిపారు. కార్మికులు మోజేశ్ , రామ సుబ్బయ్య,మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వైసిపి కండువా వేసుకున్న వారికే ఉపాధి కల్పించారని , శాశ్వత ఉద్యోగులను బెదిరింపులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 65 ఏళ్ల ఫ్యాక్టరీ చరిత్రలో అప్పటి ప్రభుత్వాలు నాయకులు కార్మికులను ఇబ్బంది పెట్టలేదని మాజీమంత్రి బుగ్గన హయాంలో మాటవినని కార్మికుల కుటుంబాల కడుపు కాల్చరని, పనిచేస్తున్న కార్మికులను తీసివేసి వైసిపి పార్టీ కండువా వేసుకున్న వారికే ఉద్యోగాలు, పోలీసుల బెదిరింపులు ఎన్నో ఇబ్బందులు పడ్డామని, వైసిపి అధికారం పోయినప్పటికీ యాజమాన్యంలో మార్పు లేదని కూటమి ప్రభుత్వంలో కూడా వైసిపి వాళ్ళు చెప్పినవారికే ఉద్యోగాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సిమెంట్ నగర్ లో ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులు ఉపాధి లేక ఇతర దేశాలకు, ఇతర ప్రాంతాలకు కుటుంబాలు వదిలి వెళుతున్నారని మహిళలు వాపోయారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ ఎన్నికల ముందు ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చామని తప్పక నెరవేరుస్తామని అన్నారు. ఫ్యాక్టరిలో వైసిపి పెత్తనం ఏంటని యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 6 నెలల నుండి ఫ్యాక్టరీని ఎందుకు మూత వేశారని చేతనైతే ఫ్యాక్టరీని నడపాలని లేకపోతే వెళ్లిపోవాలని హెచ్చరించారు. కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడితే సహించేదిలేదని అన్నారు. వైసీపీ కండువా వేసుకుంటేనే ఉద్యోగాలు ఇస్తారా గత ప్రభుత్వంలో చేసినట్లు చేస్తే సహించేది లేదని అన్నారు. కార్మికులకు పాత బకాయిలు, గత ప్రభుత్వంలో తీసివేసిన కార్మికుల కుటుంబాలను, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**శాశ్వత పరిష్కరానికి ముఖ్యమంత్రితో చర్చిస్తా :** ఫ్యాక్టరీలో నెలకొన్న సమస్యల పరిష్కరానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు మంత్రి లోకేష్ బాబు చర్చించి సమస్యల పరిష్కరానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కోట్ల అన్నారు. అవసరమైతే ముఖ్యమంత్రి, మంత్రి లోకేష్ తో మాట్లాడి సిమెంట్ నగర్ కు ఆహ్వానిస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు.

# మున్సిపల్ డిఇ పై కార్మికుల తిరుగుబాటు

- మస్టర్‌కు దూరంగా కార్మికులు - కార్యాలయం ఎదుట ధర్నా
- ఛైర్‌పర్సన్ మరియు ఇంచార్జి కమిషనర్ హామీతో విరమణ



మున్సిపల్ ఛైర్‌పర్సన్‌కు వినతిపత్రం అందచేస్తున్న కార్మికులు, చిత్రంలో ఇంచార్జి కమిషనర్, ఎంఇ

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల మున్సిపల్ డిఇ నాగభూషణంరెడ్డిపై వాటర్ వర్క్స్ విభాగం కార్మికులు తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. సోమవారం విధులకు దూరంగా ఉన్నారు. మస్టర్ వేయవద్దని అసిస్టెంట్ ఇంజనీరు చెప్పి విధులకు హాజరుకాలేదు. సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల అసోసియేషన్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. గంటకు పైగా డిఇకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్మికులను అసభ్యపదజాలంతో దూషిస్తున్న డిఇపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులు పనులను నిలిపివేసేందుకు సిద్ధమని ప్రకటించారు. సిఐటియు నాయకులు, గౌరవాధ్యక్షులు గౌస్, అధ్యక్షులు లక్ష్మణ్, యూనియన్ జిల్లా కన్వీనర్ భాస్కరాచారి, అధ్యక్ష, కార్యద ర్శులు రామాంజనేయులు, రంగనాథ్‌లు మాట్లాడుతూ డిఇ నాగభూషణంరెడ్డి కార్మికులను ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. చివరికి బానిసలుగా చూస్తూ తీవ్ర పదజాలాన్ని వినిగియోగిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. వాల్వ్ ఆపరేటర్స్, స్ట్రీట్ లైట్, డిస్ట్రిబ్యూషన్ వర్కర్స్, పంప్ హౌస్, పార్కుల్లో పని చేస్తున్న కార్మికులను, కంప్యూటర్ ఆపరేటర్లతో పాటు వ ర్క్ ఇన్‌స్పెక్టర్లు పనులు వాయిదా వేయకుండా విధులు నిర్వహిస్తున్నారన్నారు. గత ఏడాది నుంచి డిఇ అన్ని విభాగాల్లోని కార్మికులను చిన్నచూపు చూస్తున్నారన్నారు. ఆయన వేధింపుల కారణంగా ఒక కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో కార్మికుడు చివరికి ఉద్యోగం వద్దు అనే స్థితికి వచ్చారన్నారు. డిఇ వేధింపులపై ఇప్పటికే మున్సిపల్ కమిషనర్‌తో పాటు మున్సిపల్ ఇంజనీరు దృష్టికి పలుమార్లు తీసుకొని వెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. డిఇ వ్యవహారంలో మార్పు రాకపోకగా వేధింపులు మరింత ఎక్కువ అయ్యాయయన్నారు. డిఇపై చర్యలు తీసుకోవాలని లేకపోతే కార్మికులు తీసుకొనే నిర్ణయాలకు మున్సిపల్ అధికారులు, కౌన్సిల్ సభ్యులు బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. కార్మికుల ధర్నా చేస్తున్న విషయం తెలుసుకున్న ఛైర్‌పర్సన్ మాబున్నీసా, ఇంచార్జి కమీషనర్ వెంకటదాస్, ఎంఇ గుర్రప్ప యాదవ్‌లు ధర్నా వద్దకు వచ్చి డిఇపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం కార్మికులు ధర్నా విరమించి విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆదాము, రామకృష్ణ, సిద్దయ్య, మురళీ, ప్రసాద్, సతీష్, బాలరంగయ్యతో పాటు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాలలో న్యూక్లియస్ కళాశాలకు ఉత్తమ ర్యాంకులు




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాలలో న్యూక్లియస్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు న్యూక్లియస్ కళాశాల కరస్పాండెంట్ ఎస్ మురళీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ.. న్యూక్లియస్ కళాశాల నుండి ఓసీ క్యాటగిరిలో అనీషా తబసుమ్ 10280 ర్యాంకు అలాగే ఎస్సీ కేటగిరీలో ఎస్ లికిత్ 1145 ర్యాంకు, టి. ప్రదీప్ 2949 (ప్రిపరేటరీ ర్యాంక్), కే. సతీష్ 4610 (ప్రిపరేటరీ ర్యాంక్), ఎస్ అమూల్య 5486 (ప్రిపరేటరీ ర్యాంక్), ఐఐటీ ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. కళాశాల డైరెక్టర్ వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలోనూ న్యూక్లియస్ కళాశాల నుంచి పలువురు నిట్ లో సీట్లు సాధించే అవకాశం ఉంది అని, అలాగే రాబోయే నీట్ ఫలితాలలోనూ 'కీ ' పరిశీలించిన తర్వాత న్యూక్లియస్ కళాశాల నుంచి 5 మెడికల్ సీట్లు సాధించే అవకాశం ఉంది అని తెలిపారు.ఈ సందర్బంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు.


# జిల్లా అధ్యక్షులుగా అందరి మన్ననలు పొందిన తిక్కారెడ్డి



తిక్కారెడ్డికి కేక్ తినిపిస్తున్న తెదేపా నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా తిక్కారెడ్డి అతి తక్కువ కాలంలోనే అందరి మన్ననలు పొందారని మాజీ మంత్రి కెయి ప్రబాకర్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక పార్టీ కార్యాలయం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కెయి ప్రభాకర్, కుడా చైర్మన్ సోమిశెట్టితో పాటు డా. సంజీవకుమార్, ఎమ్మెల్యేలు జయనాగేశ్వరరెడ్డి, కెయి శ్యాంకుమార్, బి దస్తగిరి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, వీరభద్రగౌడ్, రాఘవేంద్ర రెడ్డి, డిసిసిబి చైర్మన్ డి విష్ణువర్ధన్‌రెడ్డి, డిసియంయస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, తెదేపా రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి వహీద్, నాగేంద్ర, రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య చౌదరి, మహిళా అధ్యక్షురాలు ముంతాజ్, కార్పొరేటర్ కైపా పద్మలతా రెడ్డిలు పాల్గొని తిక్కారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా తిక్కారెడ్డికి శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకున్నారు. ఈ సందర్బంగా పేదలకు చీరలు పంపిణీ చేశారు. తిక్కారెడ్డికి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జేమ్స్, సత్రం రామకృష్ణుడు, బాబురావు, హనుమంతరావు చౌదరి, రెడ్డిపోగు బజారన్న, బొగ్గుల ప్రవీణ్, విజయ కుమార్, వెంకటరాముడు, బాల వెంకటేశ్వరరెడ్డి, మంచాలకట్ట భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, కుంపటి కృష్ణుడు బేతం కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి మందలించాడని కొడుకు ఆత్మహత్య



మృతిచెందిన విద్యార్థి రామకృష్ణ

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** తండ్రి మందలించాడని మనస్థాపానికి గుర్రై 9వ తరగతి పూర్తి చేసుకున్న కురువ రామకృష్ణ అనే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం లొద్దిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. 9వ తరగతి పూర్తి చేసుకున్న కురువ రామకృష్ణ అనే విద్యార్థి మొబైల్ ఫోన్‌కు ఆడిక్ట్ అయ్యాడని తండ్రి మందలించడంతో మనస్థాపానికి గుర్రైన విద్యార్థి ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందినట్లు తెలిపారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.